www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -247 గురువారం 21 నవంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ఉత్తర భారతంలో క్షీణిస్తున్న గాలిలో నాణ్యత

### ప్రజలకు కళ్లమంటలు, తలనొప్పి వంటి అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు




న్యూఢిల్లీ,నవంబర్ 20ప్రజావినికిడి:

దేశరాజధాని ఢిల్లీ సహా ఉత్తర భారతదేశంలోని పలు ప్రధాన నగరాల్లో గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్న విషయం తెలిసిందే. ఢిల్లీ, యూపీ, నోయిడా, లక్నో సహా పలు ప్రధాన నగరాల్లో గాలి నాణ్యత సూచీ క్షీణించింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 450కుపైనే నమోదవుతోంది. తీవ్ర వాయు కాలుష్యంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కళ్ల మంటలు, తలనొప్పి వంటి పలు అనారోగ్య పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారు. ఇదే సమయంలో పలు నగరాలు స్వచ్ఛమైన గాలిని పీల్చుకుంటున్నాయి. దేశంలోని దాదాపు తొమ్మిది నగరాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ చాలా మంచి కేటగిరీలో ఉంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. అతి తక్కువ కాలుష్య నగరాల జాబితాలో మిజోరాంలోని ఐజ్వాల్ తొలి స్థానంలో ఉంది. ఐజ్వాల్‌లో గాలి నాణ్యత సూచీ 26 వద్ద నమోదైంది. దీన్ని మంచి కేటగిరీ కింద భావిస్తారు. మిగతాది 2లో...



# అసెంబ్లీకి వచ్చే దమ్ముందా కెసిఆర్

- రుణమాఫీపై చర్చ చేద్దామ..
- నీవెంత అభివృద్ధి చేశావో..నేనెంత చేశానో చర్చిద్దాం
- వేములవాడ రాజనన్ననూ మోసం చేసిన కెసిఆర్
- పదేళ్లలో చేయలేని పనులు చేస్తుంటే నొప్పెందుకు
- స్థానిక ఎన్నికల్లో మీ సంగతి మరోమారు చూస్తాం
- రంగనాయక్ సాగర్ భూముల్లో హరీష్ రావు ఫామ్‌హౌజ్
- అందిరి లెక్కలు తీస్తున్నా..అవినీతికి పాల్పడ్డవారి భరతం పడతాం
- వేములవాడ విజయోత్సవ సభలో సిఎం రేవంత్ విమర్శలు

ప్రజలనే కాదు.. వేములవాడ రాజన్ననూ కేసీఆర్ మోసం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణమాఫీని అభినందించాల్సింది పోయి విమర్శిస్తారా? మీరు చేసిన రుణమాఫీ.. మేము చేసిన రుణమాఫీ వివరాలు బయటకు తీసి చర్చకు పెడదాం. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రుణమాఫీ లెక్కలు తీసి చూపిస్తాం. పదేళ్లలో మీరు చేయలేని పని మేం చేస్తుంటే మీకు నొప్పి ఎందుకు? మీ నొప్పికి మా కార్యకర్తల దగ్గర మందు ఉంది.. త్వరలోనే పెడతారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ సంగతి తేలుస్తాం అంటూ సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు.





## ఉగ్రవాదిలా ఎందుకు అదుపులోకి తీసుకున్నారు..?

### కేబీఆర్ పార్కు వద్ద వాకింగ్ చేస్తున్నప్పుడు ఎందుకు అరెస్టు చేశారు..?

### నరేందర్‌రెడ్డి అరెస్టుపై ప్రశ్నించిన హైకోర్టు

హైదరాబాద్, నవంబర్ 20ప్రజావినికిడి:

లగచర్ల ఘటనలో తనను అరెస్టు చేసి రిమాండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ నరేందర్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. రిమాండ్ ఆర్డర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు వాదనలు విని.. తీర్పును రిజర్వ్ చేసింది. మిగతాది 2లో...

# కెసిఆర్ కలుపుమొక్క కాదు.. కల్పవృక్షం



- అడ్డదారుల్లో సిఎం అయిన రేవంత్ రెడ్డి
- వరంగల్ మీటింగ్‌లో
- తిట్ల పురాణం తప్ప ఏముంది
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

మహబూబ్‌నగర్ నవంబర్ 20ప్రజావినికిడి:

మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కలుపు మొ క్క కాదని..కల్పవృక్షం అని మాజీ మం త్రి, సిద్దిపేట ఎంఎల్‌ఎ హరీశ్‌రావు అ న్నారు. మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంఎల్‌ఎలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, చిట్టెం రాం మోహన్ రెడ్డి, గువ్వల బాలరాజు తదితరులతో కలిసి బుధవారం ఆయన దేవరకద్ర నియోజకవర్గం,సిసికుంట కురుమూర్తి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మిగతాది 2లో...

## అధికారం కోసం కాంగ్రెస్ అడ్డగోలు హామీలు



- తీర్చలేక హస్తం అవస్థలు
- హిమాచల్ ఘటనే ఇందుకుతార్కాణం
- గ్యారంటీలపేరుతో హిమాచల్‌ప్రదేశ్‌ను
- దివాలా తీయించిన కాంగ్రెస్‌ప్రభుత్వం
- ఆరు గ్యారంటీల అమలుకుపం విక్రయిస్తారు?
- ఎక్స్ వేదికగా రాహుల్‌ను నిలదీసిన కెటిఆర్

## మహారాష్ట్ర, జార్ఖండ్ లో ఎన్‌డిఎ హవా

- ఎన్‌డిఎ కూటమికి స్పష్టమైన మెజారిటీ
- వస్తుందన్న పీపుల్స్ పల్స్, చాణిక్య, మాట్రిజ్
- లోక్‌షాహీ, దైనిక్ భాస్కర్ భిన్న అంచనాలు
- మహారాష్ట్రలో 59 శాతం, మహారాష్ట్ర, జార్ఖండ్
- లో67.87శాతం పోలింగ్ రెండు రాష్ట్రాల్లో
- ముగిసిన అసెంబ్లీ ఎన్నికలు 23న ఫలితాలు



న్యూఢిల్లీ: నవంబర్ 20ప్రజావినికిడి:

మహారాష్ట్ర, మహారాష్ట్ర, జార్ఖండ్ లో శాసనసభ ఎన్నికలు ముగిశాయి. బుధవారం సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ ముగియడంతో ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వెలువడ్డాయి. రెండు రాష్ట్రాల్లో బిజెపి నేతృత్వంలోని కూటములు తిరిగి అధికారంలోకి వస్తాయని ఎగ్జిట్ పోల్స్ సర్వేలు సూచిస్తున్నాయి. మహారాష్ట్రలో బిజెపి సారథ్యంలోని మహాయుతి కూటమి హవా సాగవచ్చునని ఆ పోల్స్ చెబుతున్నాయి. మహారాష్ట్రలో 288 అసెంబ్లీ స్థానాలు ఉండగా, మెజారిటీ మార్క్ 145. అధికారంలో ఉన్న మహాయుతిలోని బిజెపి 149, శివసేన 81, ఎన్‌సిపి 59 స్థానాలో పోటీ చేశాయి. ప్రతిపక్షంలోని ఎంవిఎలోని కాంగ్రెస్ 101, శివసేన (ఉద్దవ్) 95, ఎన్‌సిపి (ఎస్‌పి) 86 సీట్లలో పోటీ చేయగా, బిఎస్‌పి 237, ఎంఐఎం 17 స్థానాల్లో బరిలో నిలిచాయి. మహాయుతికి 130 నుంచి 160 (మహా వికాస్ అఘాడి ఎంవిఎ)కు 120 నుంచి 140 సీట్లు వస్తాయని ఎగ్జిల్ పోల్ ఫలితాలు సూచిస్తున్నాయి. మిగతాది 2లో...

## ప్రజా విజయోత్సవాలు కాదు... వంచనోత్సవాలు

### రేవంత్ రెడ్డికి దమ్ముంటే రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలి: ఏలేటి మహేశ్వర్ రెడ్డి

- రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో
- గెలిచే పరిస్థితి లేదన్న బీజేపీ నేత
- రేవంత్ రెడ్డి అసమర్థ ముఖ్యమంత్రి
- అని తీవ్ర వ్యాఖ్యలు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గంలో ఈసారి గెలిచే పరిస్థితి లేదని బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి జోస్యం చెప్పారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే రాజీనామా చేసి సొంత నియోజకవర్గంలో పోటీ చేయాలని సవాల్ చేశారు. మిగతాది 2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అసెంబ్లీకి వచ్చే దమ్ముందా కెసిఆర్

వేములవాడ,నవంబర్ 20(ప్రజావినికిడి:

ప్రజలనే కాదు.. వేములవాడ రాజన్ననూ కేసీఆర్ మోసం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణమాఫీని అభినందించాల్సింది పోయి విమర్శిస్తారా? మీరు చేసిన రుణమాఫీ.. మేము చేసిన రుణమాఫీ వివరాలు బయటకు తీసి చర్చకు పెడదాం. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రుణమాఫీ లెక్కలు తీసి చూపిస్తాం. పదేళ్లలో మీరు చేయలేని పని మేం చేస్తుంటే మీకు నొప్పి ఎందుకు? మీ నొప్పికి మా కార్యకర్తల దగ్గర మందు ఉంది.. త్వరలోనే పెడతారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ సంగతి తేలుస్తాం అంటూ సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. తెలంగాణను దోచుకున్న కేసీఆర్‌ను గద్దె దించాలని సిరిసిల్ల పాదయాత్రలో నిర్ణయించుకున్నానని తెలిపారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా వేములవాడ గుడిచెరువులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం రేవంత్ మాట్లాడారు. రూ.11వేల కోట్ల రుణమాఫీకి కేసీఆర్ ఐదేళ్లు తీసుకున్నారు. 25 రోజుల్లో 23 లక్షల కుటుంబాలకు రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశాం అని వివరించారు. మిడ్‌మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో వాయిదా పడుతూ వస్తున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ఈ నెల 30న మరోసారి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇక్కడికి వచ్చి ప్రాజెక్టులపై సమీక్షిస్తారని సీఎం చెప్పారు. దేశానికి ప్రధానిని అందించిన గడ్డ కరీంనగర్. పరిపాలన ఎలా ఉంటుందో దేశానికి చూపిన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అన్నారు. తెలంగాణ ఇస్తామని సోనియా గాంధీ ఇక్కడి నుంచే ప్రకటన చేశారు. తెలంగాణ బిల్లును ఆమోదింపజేయడంలో జైపాల్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎంత దూరమైనా వెళ్తుంది. పొన్నం ప్రభాకర్‌ను



ఎంపీగా గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం సాధించారు. బండి సంజయ్‌ను రెండుసార్లు పార్లమెంట్‌కు పంపిస్తే కేంద్ర మంత్రి అయ్యారు కానీ, కరీంనగర్ జిల్లాకు కేంద్రం నుంచి చిల్లిగవ్వ అయినా తెచ్చారా అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధి కోసం ఎప్పుడైనా పార్లమెంట్‌లో మాట్లాడారా?అంతకు ముందు 3 సార్లు భారాస ఎంపీలను గెలిపిస్తే వాళ్లు కూడా కరీంనగర్‌కు చేసిందేమీ లేదన్నారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలోని ఏ రాష్ట్రం కూడా అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 50వేల ఉద్యోగాలు ఇవ్వలేదు. 50వేల ఉద్యోగాలకు ఒక్కటి తగ్గినా ఎల్బీ స్టేడియం వేదికగా క్షమాపణ చెబుతానన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే భారాస నేతలు తట్టుకోలేక పోతున్నారు. ఈ ఏడాది తెలంగాణలో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించారు.. అది మా గొప్పతనం కాదా? రూ.1.83 లక్షల కోట్లు ప్రజాధనాన్ని ప్రాజెక్టుల కోసం కేసీఆర్ ఖర్చు పెట్టారు. రంగనాయకసాగర్ వద్ద హరీశ్‌రావు ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. భూసేకరణ కోసం తీసుకున్న భూమిని హరీశ్‌రావు పేరు మీదకు రాయించుకున్నారు. భూ బదలాయింపులపై హరీశ్‌రావు లెక్క చెప్పాలి.. అన్ని లెక్కలు తీయిస్తున్నాం. కొండపోచమ్మ నుంచి కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు కాల్వ ద్వారా నేరుగా నీళ్లు వెళ్తున్నాయి. ప్రజలు అధికారం ఇస్తే ఇదేనా మీరు చేసింది? డ్రగ్స్ తీసుకున్న వారు ఇంట్లో దొరికితే కేసు పెట్టకూడదా? బావ తాగి తందనాలు ఆడితే.. కేటీఆర్ ఎలా సమర్థిస్తారు? విదేశీ మద్యంతో దొరికితే కేసు పెట్టకూడదా? చట్టం అందరికీ సమానమే కేటీఆర్ అని హెచ్చరించారు. కేటీఆర్ ఉరుకులాటలు గమనిస్తూనే ఉన్నా.. ఎంత దూరం ఉరుకుతారో నేనూ చూస్తా. భూ సేకరణపై కుట్ర చేసినందుకు కేటీఆర్ ఊచలు లెక్కపెడతారు. నా నియోజకవర్గంపై కేసీఆర్‌కు ఎందుకంత కక్ష? నేనేమీ లక్ష ఎకరాలు సేకరించలేదు. సేకరిస్తానన్నది 4 గ్రామాల్లో 1100 ఎకరాలు మాత్రమేనని అన్నారు. పరిశ్రమలు వస్తే మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని భూ సేకరణ చేస్తున్నాం. భూసేకరణకు అధికారులు వస్తే దాడి చేస్తారా? భూ సేకరణ చేయడం కేసీఆర్‌కు ఇష్టం లేదా? పరిశ్రమలు తెచ్చి మన పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకూడదా? భారాస అధికారంలో ఉన్నప్పుడు భూములు సేకరించలేదా? అభివృద్ధి జరగాలంటే భూ సేకరణ జరగాల్సిందే. అభివృద్ధి కోసం ఎవరో ఒకరు భూమి కోల్పోవాల్సిందే. భూమి కోల్పోతున్న వారికి మూడు రెట్లు పరిహారం ఇవ్వాలని నిర్ణయించాం. చివరిగా చంద్రశేఖర్‌రావుకి ఒకటే చెబుతున్నా.. అసెంబ్లీకి రా.. సామి. 80వేల పుస్తకాలు ఏం చదివినవో మాట్లాడుదాం. ఒక్కసారి రా.. సామి.. వస్తే రోజంతా చర్చ చేద్దాం. అన్ని లెక్కలు తేలుద్దాం అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీదార్ బాబు, పొన్నం ప్రభాకర్,పొంగులేటి, కొండా సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదిలా ఎందుకు అదుపులోకి తీసుకున్నారు..?

(మొదటి పేజి తరువాయి)

. నరేందర్‌రెడ్డి పాత్రపై నమోదు చేసిన వాంగ్మూలాలు ఇవ్వాలని పీపీని హైకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా అరెస్టు తీరును తప్పుపట్టింది. కేబీఆర్ పార్క్ వద్ద వాకింగ్‌కు వెళ్లినప్పుడు ఎందుకు అరెస్టు చేశారు? మాజీ ఎమ్మెల్యేను ఓ ఉగ్రవాది మాదిరిగా ఎందుకు అరెస్టు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించింది. నరేందర్‌రెడ్డి ఏమైనా పరారీలో ఉన్నారా? అని పీపీపై ప్రశ్నల వర్షం కురిపించింది. దాడికి గురైన అధికారుల గాయాలపై సరిగ్గా నివేదించలేదని.. తీవ్ర గాయాలపై రిపోర్టు ఇచ్చి.. చిన్న గాయాలైనట్లుగా రాశారని పేర్కొంది. నరేందర్‌రెడ్డి అరెస్టు విషయంలో సుప్రీంకోర్టు నిబంధనలు పాటించలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, ప్రజలను రెచ్చగొట్టేలా నరేందర్‌రెడ్డి మాట్లాడారని పీపీ ధర్మాసనానికి తెలిపారు. ఈ దశలో పిటిషన్‌ను అనుమతిస్తే దర్యాప్తుపై ప్రభావంపై ప్రభావం చూపుతుందని.. రిమాండ్ ఆర్డర్‌ను క్వాష్ చేయాలన్న పిటిషన్‌ను కొట్టివేయాలని పీపీ కోర్టును కోరారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల, పోలేపల్లిలో 1350 ఎకరాల్లో మొదట ఫార్మా సిటీ పెట్టాలని భావించిన ప్రభుత్వం ఆ తర్వాత.. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందు కోసం గ్రామసభ ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయణ సేకరణ చేపట్టారు. ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన కలెక్టర్‌పై దాడికి పాల్పడ్డారంటూ పలువురు రైతులతో పాటు బీఆర్ఎస్ నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో పట్నం నరేందర్‌రెడ్డి ప్రమేయం ఉందంటూ ఆయనను పోలీసులు హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్క్‌లో మార్నింగ్ వాక్ చేస్తుండగా ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఆయనను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుచగా.. కోర్టు ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. తన రిమాండ్‌ని సవాల్ చేస్తూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

# ఉత్తర భారతంలో క్షీణిస్తున్న గాలిలో నాణ్యత

(మొదటి పేజి తరువాయి)

దీంతో అక్కడి నివాసితులు స్వచ్ఛమైన గాలిని పీలుస్తూ.. ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు. ఐజ్వాల్ తర్వాత సిక్కింలోని గ్యాంగ్‌టక్, మేఘాలయాలోని షిల్లాంగ్ వరుసగా రెండు, మూడు స్థానాలో నిలిచాయి. ఈ నగరాల్లో ఏక్యూఐ లెవల్స్ వరుసగా 35, 36 వద్ద నమోదయ్యాయి. ఆ తర్వాత అస్సాంలోని గువాహటిలో 40, కర్ణాటకలోని చామరాజనగర్ 41, బాగల్‌కోట్‌లో 42, కేరళ త్రిస్సూర్‌లో 43, అరుణాచల్ ప్రదేశ్‌లోని నహర్లగన్‌లో 51, అస్సాం నాగాన్ నగరంలో ఏక్యూఐ లెవల్స్ 53తో సంతృప్తికరంగా ఉంది.

ఇక దేశ రాజధాని ఢిల్లీ అత్యంత కాలుష్య నగరాల్లో తొలి స్థానంలో ఉంది. ఇక్కడ గాలి నాణ్యత సూచీ తీవ్రమైన కేటగిరీలో నమోదైంది. బుధవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 422 వద్ద నమోదైంది. మంగళవారంతో పోలిస్తే.. నేడు ఏక్యూఐ లెవల్స్ 494 నుంచి 422కి పడిపోయింది. అయినప్పటికీ ఇంకా ప్రమాదకర విభాగంలోనే ఉంది.

# కెసిఆర్ కలుపు మొక్క కాదు.. కల్పవృక్షం

(మొదటి పేజి తరువాయి)

అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ..ఇవ్వాల రైతులు టివిల దగ్గర తమ పిల్లలను కూర్చోనీయడం లేదని.. పొరపాటున టివి ఆన్ చేస్తే సిఎం రేవంత్ రెడ్డి బూతు మాటలే వినిపిస్తున్నాయని, ఒక సిఎంగా ఉండి ఆ బూతులు ఏంది.. అలా మాట్లాడవచ్చునా? అందుకే కెసిఆర్ రైతు సిఎం అయితే, రేవంత్‌ను బూతుల సిఎం అని జనం అంటున్నారని ఎద్దేవా చేశారు. 'కురుమూర్తి స్వామి మీద ఒట్టేసి చెబుతున్నా .. ఆగస్టు పదిహేనులోగా రైతు రుణమాఫీ చేస్తానని రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు మాటిచ్చారు.. మరి ఆ మాటపై నిలబడ్డారా.. నేను వస్తూ వస్తూ నిల్విడి గ్రామంలో రుణమాఫీ అయ్యిందా అని రైతులను అడిగాను.. వారు కాలేదు' అని అన్నారని తెలిపారు.

ఇటీవల రేవంత్ రెడ్డి కురుమూర్తి స్వామి దర్శనానికి వచ్చారని, అయితే మాటతప్పానని కురుమూర్తి స్వామి దగ్గర ప్రాయశ్చిత్తం చేసుకుంటారని అనుకున్నాను..కానీ ఆయన చేసుకోలేదని వ్యాఖ్యానించారు. 'వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తానని బాండ్ పేపర్ మీద రాసిచ్చారు%\'% కనబడిన చర్చిల మీద, దర్గాలు, దేవాలయాల మీద ఒట్టు పెట్టి పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తానన్నారు.. మాట మీద నిలబడ్డారా? సిఎం రేవంత్‌కు మాటలు ఎక్కువ చేతులు తక్కువ' అని మండిపడ్డారు. కాంగ్రెస్ వరంగల్ సభలో సిఎం 45 నిమిషాలు ప్రసంగం చేస్తే కెసిఆర్‌ను 50 సార్లు గుర్తు చేసుకున్నారని..అంటే రేవంత్‌కు నిద్రలో కూడా కెసిఆరే గుర్తుకు వస్తున్నారని, అయినా కెసిఆర్‌ను లేకుండా చేస్తానంటున్నారని ధ్వజమెత్తారు. 'పాలకుడే పాపం చేస్తే ఆ రాజ్యానికే అరిష్టం అంటారు%\'%పాలకుడు దేవుని మీద ఒట్టు పెట్టి మాట తప్పిన పాపాత్మున్ని కాపాడాలని కురుమూర్తి స్వామిని దర్శించుకొని కోరుకున్నాం'



అన్నారు. 42 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి ఈ పుణ్యాత్ముడు 20 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేశారన్నారు. ఇప్పటికీ సగం కంటే ఎక్కువ మంది రైతులకు రుణమాఫీ కాలేదని విమర్శించారు. 'గిదంతదానికి హరీశ్‌రావు రాజీనామా చెయ్..అంటున్నారు%\'%నేను రెడీగానే ఉన్నా.. రైతులకు మేలు జరిగితే రాజీనామాకు సిద్ధంగా ఉన్నా' అని అన్నారు. వరంగల్‌లో గతంలో ఇదే పార్టీ రైతు డిక్లరేషన్ చేసింది%\'%ఇందులో 9 రకాల హామీలు ఇచ్చారన్నారు. మరి ఇందులో ఒక్కటైనా అమలు చేశావా అని నిలదీశారు. 'వరంగల్ డిక్లరేషన్‌లో రైతు బంధు పదిహేను వేలన్నారు..అది అమలు కాలేదు..అన్ని రకాల పంటలకు బోనస్ అన్నారు.. రైతు రుణమాఫీ అన్నారు ..సగం కౌలు రైతులకు న్యాయం చేస్తామన్నారు%\'%.రైతు కూలీలలకు రూ.12 వేలు ఇస్తామన్నారు. ఇదీ అమలు కాలే%\'% ఇచ్చిన హామీల్లో ఒక్కటంటే ఒక్కటంటే అమలు చేశావా' అంటూ నిలదీశారు. 'ఇవ్వాల మహబూబ్ నగర్ జిల్లా ప్రజల పరువు తీస్తున్నారు.. పాలమూరు ప్రజలు అంటే నీతి%ఎ%ంతులు, మాట తప్పనోళ్లు ..కానీ ఈ జిల్లాకు చెందిన రేవంత్ రెడ్డి మాట తప్పి పాలమూరు పేరును చెడగొడుతున్నారు' అని విమర్శించారు. ప్రతిపక్షంపై పగ పట్టడం.. ప్రజలకు దగా చేయడమే రేవంత్ ఎజెండా అని అన్నారు. రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత రైతు బంధు, కెసిఆర్ కిట్లు..న్యూట్రిషన్ కిట్, బతుకమ్మ పండుగ చీరలు, గొల్ల కుర్మలు గొర్రెలు, బిసి బంధు, దళిత బంధు ఇలా అన్నీ కోల్పోయింది నిజం కాదా అని నిలదీశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రకాల ట్యాక్స్‌లు వచ్చాయన్నారు. బిల్లులు కావాలంటే 8 నుంచి 10 శాతం ట్యాక్స్ కట్టాల్సి వస్తోందన్నారు. ఇళ్లు కట్టాలంటే ఆర్ ట్యాక్స్ వచ్చిందన్నారు. చదరపు గజానికి వంద రూపాయలు ఇవ్వాలట. కొత్త ట్యాక్సులు వచ్చాయన్నారు. రెండు లక్షలు పైగా ఉన్న వారు రుణం కట్టుకోండంటే రైతులు బంగారు తాకట్టు పెట్టి వడ్డీలు తెచ్చుకొని అప్పు చెల్లిస్తే వారికి ఇంతవరకు రైతు రుణమాఫీ కాలేదన్నారు. రేవంత్ రెడ్డి మెడలు వంచైనాసరే ఆరు గ్యారెంటీలు అమలు చేయిస్తామన్నారు. 'కెసిఆర్ పరిపాలనలో రైతులు మూడు లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండిస్తే. ఇవ్వాల కనీసం లక్ష మెట్రిక్ టన్నుల వడ్లు కూడా పండించుకోలేక పోయారు.. పండించిన వడ్లను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.. వడ్లు కొనడానికి చేతకాని సిఎం మద్యాన్ని ఇంకా ఎక్కువ తాపించనందుకు ఎక్సైజ్ వారికి మెమోలు జారీ చేశారు' అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన అన్ని హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును మూడు నెలలు కష్టపడితే పూర్తి అవుతుందన్నారు. శ్రీశైలంలో ఈ ఏడాది వందల టిఎంసిల నీరు వృధాపోయిందని తెలిపారు.బిఆర్ఎస్ హయాంలోనే అన్ని ప్రాజెక్టులు పనులు జరిగాయన్నారు. రైతులకు లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క ఇల్లు కట్టకపోగా హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలగొడుతోందని ఆరోపించారు. ఇది న్యాయమేనా అని నిలదీశారు. ప్రజలు కాంగ్రెస్‌కు గోరీ కట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు.


# అధికారం కోసం కాంగ్రెస్ అడ్డగోలు హామీలు

హైదరాబాద్ నవంబర్ 20(ప్రజావినికిడి:

గద్దెనెక్కడం కోసం అడ్డగోలుగా గ్యారెంటీలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి ప రిపాటిగా మారిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టీఆర్ ధ్వజమెత్తారు. గ్యారెంటీల పేరుతో గద్దెనెక్కి రా ష్ట్రాన్ని దివాలా తీయించిన హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ సర్కారుకు మరో భంగపాటు ఎదురైన సంగతి తెలిసిందే. ఓ విద్యుత్తు సంస్థకు చెల్లించాల్సిన రూ.150 కోట్లను రికవరీ చేసేందుకు ఢిల్లీలోని హిమాచల్ భవన్ జప్తుకు హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ భవనాన్ని వేలం వేసి బకాయిలు తీర్చేసుకోవాలని సదరు కంపెనీకి సూచించిన విషయం విదితమే ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు.చేతికందినన్ని అప్పులు చేయడం, ఆఖరికి ఉన్న ఆస్తులు జప్తు చేయించుకునే పరిస్థితికి రా వడం దారుణమన్నారు. ఇది ఏ జూదగాని ఇంటి కథ కాదు..సాక్షాత్తూ హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వ తీరు అని కేటీఆర్ పేర్కొన్నారు. గ్యారంటీలు అమలు చేయలేక గంజాయి కూడా అమ్ముకునే పరిస్థితి మొన్న! మీరు చెల్లించాల్సిన అప్పు తేల్చకపోతే, ఢిల్లీలో మీ హిమాచల్ భవన్‌ను జప్తు చేస్తాం అని హైకోర్టు నేడు తీర్పునిచ్చింది. ఎంత సిగ్గుచేటు? అని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు నడపడానికి బదులుగా సర్కస్‌లను నడుపుతోందని విమర్శించారు. మరి తెలంగాణలో మీరు ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి మీరు ఏం విక్రయిస్తారని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు.

# ట్రక్కులకు నిప్పు పెట్టిన మవోయిస్టులు

న్యూఢిల్లీ, నవంబర్ 20(ప్రజావినికిడి:



జార్ఖండ్‌లో బుధవారం రెండో దశ అసెంబ్లీ పోలింగ్ జరుగుతున్నది. అయితే ఆ ఎన్నికలకు ముందే మావోయిస్టులు అయిదు ట్రక్కులకు నిప్పు పెట్టారు. లతేహర్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. హెరాంజ్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న లాత్ అటవీ ప్రాంతంలో రాత్రి 1.30 నిమిషాలకు ఈ ఘటన జరిగినట్లు పోలీసులు చెప్పారు. లతేహర్‌లో బొగ్గు ప్రాజెక్టు వద్ద రవాణా కోసం వాహనాలకు నిప్పు పెట్టారు. బొగ్గును ఖాళీ చేసి తిరిగి వస్తున్న ట్రక్కులకు నిషేధిత జార్ఖండ్‌లో ప్రస్తుతి కమిటీ నిప్పు పెట్టినట్లు తెలిసింది. ఘటన పట్ల విచారణకు ఆదేశించారు. వాహనాలను దహనం చేసిన కేసులో తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్పీ కుమార్ గౌరవ్ తెలిపారు. సంఘటనా స్థలం వద్ద కరపత్రాలను వదలి వెళ్లారు. ట్యూబ్డ్ కోల్ ప్రాజెక్టు వద్ద పనులు సాగాలంటే తమతో చర్చలు జరపాలని ఆ కరపత్రంలో మావోయిస్టులు పేర్కొన్నట్లు ఎస్పీ తెలిపారు

# మహారాష్ట్ర, జార్ఖండ్ లో ఎన్‌డిఎ హవా

(మొదటి పేజి తరువాయి)

ఇక ఝార?ండ్‌లో మొత్తం 81 స్థానాలు ఉండగా, మెజారిటీ మార్క్ 41. బిజెపి 68, ఎజెఎస్‌యు 10, జెడి (యు) 2 చోట్ల, లోక్ జన్ శక్తి (రామ్ విలాస్) పార్టీ ఒక చోట పోటీ చేశాయి. ఇండియా కూటమి తరఫున జెఎంఎం 43, కాంగ్రెస్ 30,ఆర్‌జెడి 6, సిపిఐ (ఎంఎల్) 4 చోట్ల పోటీ చేశాయి. బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని, ఇండియా కూటమి సీట్లు భారీగా తగ్గవచ్చునని ఎగ్జిట్ పోల్ అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఇతరులు 1నుంచి 10స్థానాల వరకు గెలిచే అవకాశం ఉందని ఆ పోల్స్ అంచనా.

# రసాయన పరిశ్రమలో ప్రమాదం

## ఒకరు మృతి....పలువురికి కార్మికులకు గాయాలు

హైదరాబాద్ నవంబర్ 20(ప్రజావినికిడి:

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని అరోరా ఫార్మా కంపెనీలో ఈ ఉదయం రసాయన ప్రమాదం చోటుచేసుకుంది. బాయిలర్ శుభ్రం చేస్తుండగా రియాక్టర్‌లో రసాయన రియాక్షన్ కారణంగా ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కార్మికుడు అనిల్ (40) మృతి చెందగా, గోపి (23), శ్రీనివాస్ (25), బలరామ్ (30) అనే ముగ్గురు ఇతర కార్మికులు తీవ్ర గాయాలపాలయ్యారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై యాజమాన్యంపై నిర్లక్ష్యానికి సంబంధించిన ఆరోపణలు వస్తున్నాయి, దీంతో కార్మికులు, కుటుంబ సభ్యులు కంపెనీ ముందు నిరసన ప్రదర్శించారు. ఈ సందర్భంగా, యాజమాన్యం నుండి బాధితుల కుటుంబాలకు ఏవైనా సమాచారం ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తమైంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.

# ప్రజా విజయోత్సవాలు కాదు... వంచనోత్సవాలు

(మొదటి పేజి తరువాయి)

రేవంత్ రెడ్డికి దమ్ముంటే రాజీనామా చేసి సొంత నియోజకవర్గంలో పోటీ చేయాలని సవాల్ చేశారు. ఆయన మళ్లీ పోటీ చేస్తే ఓడిపోవడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లోకి వెళ్లి తెలుసుకోవాలని సూచించారు.

ఈరోజు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ హామీని కూడా ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. హామీలపై ఎక్కడ సభ పెట్టినా చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. లగచర్లలో భూసేకరణ పేరుతో గిరిజనులను వేధిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్నవి ప్రజా విజయోత్సవాలు కాదని... వంచనోత్సవాలు అని ఎద్దేవా చేశారు. హామీలు నెరవేర్చని రేవంత్ రెడ్డి ఏ మొహంతో విజయోత్సవాలు నిర్వహిస్తున్నారో చెప్పాలన్నారు. ఒక అసమర్థుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏవిధంగా దెబ్బతింటుందో ఇందుకు రేవంత్ రెడ్డి ఉదాహరణ అన్నారు.ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదు కాబట్టి... ప్రతిపక్షాలపై ముఖ్యంగా బీజేపీపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్లను ప్రస్తావించే నైతిక అర్హత కూడా ముఖ్యమంత్రికి లేదన్నారు. కిషన్ రెడ్డి... మోదీ బానిస అని తీవ్ర విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి అదే సభలో సోనియా కాళ్లు కడిగి నెత్తిమీద పోసుకుంటానని వ్యాఖ్యానించడం గమనార్హమన్నారు. గతంలో సోనియా గాంధీని బలిదేవత అన్న వ్యక్తి కూడా ఈ రేవంత్ రెడ్డే అని గుర్తు చేశారు. తన పదవిని కాపాడుకోవడానికి రేవంత్ ఏ స్థాయికి దిగజారారో తెలిసిపోతోందన్నారు.'ఖబడ్దార్ రేవంత్ రెడ్డి... మోదీని, మా నాయకులను విమర్శిస్తే ఊరుకునేది లేదు' అని హెచ్చరించారు. ప్రధాని మోదీ ఏ రోజు కూడా తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడలేదన్నారు. బీజేపీ మద్దతు లేకుంటే తెలంగాణ ఏర్పడి ఉండేదా? ఒకసారి ఆలోచించాలన్నారు. రేవంత్ రెడ్డి పచ్చి అవకాశవాద రాజకీయ నేత అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అవకాశవాద రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన ఏదో అదృష్టం కొద్ది సీఎం అయ్యారని... కాబట్టి బాధ్యతాయుతంగా మాట్లాడాలని సూచించారు.ఆరు గ్యారెంటీలలో ఒక్క హామీనైనా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది అవుతున్నప్పటికీ ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించని రేవంత్ రెడ్డి అసమర్థ సీఎం కాదా? అన్నారు. మోసపూరిత హామీలతో ప్రజలను మోసగించామని చెప్పి ఈ విజయోత్సవాలు జరుపుకుంటున్నారా? అని ప్రశ్నించారు. పోలీసుల భద్రత మధ్య విజయోత్సవాలు జరుపుకుంటే విజయం అవుతుందా? అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం · తెలుగు దినపత్రిక
గురువారం 21 నవంబర్ 2024

# బొడ్రాయి పూజలో పాల్గొన్న ఏడేళ్లి



ప్రజావినికిడి,(అంబర్ పేట్): అంబర్పేట దేవస్థానం సేవ సమితి ఆధ్వర్యంలో బొడ్రాయి (నాభిశిల)పునః ప్రతిష్ట పూజా కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమాకుర్ కుటుంబ సభ్యులతో కలిసి దాన్యం,పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబర్పేట గ్రామంలో బొడ్రాయిని పునః ప్రతిష్టాపించడం ఎంతో సంతోషదాయకం అన్నారు.గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని,ప్రతి ఒక్కరూ బొడ్రాయికి బోనాలను సమర్పించాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో తదితర బస్తి వాసులు కూడా విచ్చేసి ధాన్యం, పుష్పాభిషేకాన్ని చేశారు.

# బాల్య దశ నుండే పిల్లలో క్రీడల పట్ల అవగాహన కల్పించాలి..

**జోనల్ స్థాయి క్రీడలకు ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించిన కార్పోరేటర్ లక్ష్మి బాల్ రెడ్డి..**

**నారాయణ పాఠశాల విద్యార్థులు విజేతగా నిలిచారు.**





ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): సనత్ నగర్ క్రీడాప్రాంగణంలో జరిగిన నారాయణ ఎస్ ఆర్ నగర్ జోనల్ స్థాయి క్రీడలకు సనత్ నగర్ కార్పోరేటర్ లక్ష్మి బాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఏజియం శ్రీనివాస రెడ్డి మాటాడుతూ,బాల్య దశ నుండే పిల్లలో క్రీడల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఈ పోటీలలో ఎస్ ఆర్ నగర్ నారాయణ పాఠశాల విద్యార్థులు పాల్గొని తమ క్రీడా కౌశలాన్ని ప్రదర్శించి విజేతలుగ నిలిచారు. ఈ క్రీడోత్సవంలో ఆర్ ఐ మాధవరెడ్డి, ప్రిన్సిపల్ కృష్ణ,ఎఓ అఖిల్,అకాడమిక్ డీన్ రేశామమ పిఇటీ పాల్గొన్నారు.

# తెలంగాణలో టిడిపికి పూర్వ వైభోగం రావడం ఖాయం..

**ఉప్పర్ పల్లి లో టీడీపీ సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు..**

**తెలంగాణలో సభ్యత్వ నమోదులో టాప్ ప్లేస్ లో ఉండేందుకు కృషి చేయాలి..**





ప్రజావినికిడి,(రాజేంద్ర నగర్):నవంబర్ 20: తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభోగం రావడం ఖాయం అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు అన్నారు.తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేందర్ నగర్ నియోజకవర్గం సామ భూపాల్ రెడ్డి,చేవెళ్ల పార్లమెంటు రాజేంద్ర నగర్ ఉప్పర్ పల్లి లో టీడీపీ సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం పార్టీ నరసింహారావు, బక్కని నరసింహులు శ్రీ శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ న్నారి నర్సారెడ్డి పాల్గొన్నారు.పొలిటిబీర సభ్యులు పక్కన నర్సింలు, సామ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ,ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సుపరిపాలన అందించడంతోపాటు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఇప్పటికి తెలంగాణలో అంతటా కనిపిస్తున్నాయి అని తెలపడం జరిగింది.రాజేంద్రనగర్ నియోజకవర్గం లో సభ్యత్వ నమోదులో టాప్ ప్లేస్ లో ఉండేందుకు నాయకులు కార్యకర్తలు,శక్తివంచన లేకుండా కృషి చేయాల్సిన అవసరం ఉందని సామ భూపాల్ రెడ్డి కోరడం జరిగింది.

# స్వీయ జాగ్రత్తలతో కంటి సమస్యలు రాకుండా చూసుకోవాలి..

**సెల్ ఫోన్ కంప్యూటర్ల వినియోగం అధికమైనందున కంటి సమస్యలు..**

**రాజేంద్రనగర్ ఎంఈఓ శంకర్ రాథోడ్..**

**హెూలీక్రాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు..**

**300 మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు..**





ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): నవంబర్ 20: స్వీయ జాగ్రత్తలతో కంటి సమస్యలు రాకుండా చూసుకోవొచ్చని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ అన్నారు. హెూలీ క్రాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మ్యాక్సీ విజన్ ఐ హాస్పిటల్ సహకారంతో రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 300 మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ,ప్రస్తుత పరిస్థితుల్లో సెల్ ఫోన్, కంప్యూటర్ల వినియోగం ఆధికమైనందున చాలా మంది కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు వీటిని వీలైనంత తక్కువగా వినియోగించాలని సూచించారు. వీటి వ్యసనంతో విద్యా ర్థులు ఎంతో విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారని, ఒక వేళ ఏదన్నా కంటి సమస్య వొస్తే నిర్లక్ష్యం చేయకూడదని, వెంటనే డాక్టర్ ని సంప్రదించాలని తెలిపారు. పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు సుగుణ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను టీవి,సెల్ ఫోన్ లకు దూరంగా ఉండేలా చూసుకోవాలి అన్నారు. హెూలీ క్రాస్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్య, వైద్య పరమైన సహాయ,సహకారం అందించేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. కంటి సమస్యలున్న విద్యార్థులకు త్వరలో అద్దాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యాక్సీ విజన్ ఆస్పత్రి ఆప్తమోటిస్ట్ లియాజ్ అలీ,కౌన్సిలర్ లావణ్య పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాలతో

## తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టిన మాజీ ఎంపీపీ వన్నాడప్రకాష్ గౌడ్..

### రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి వాహనదారుల ఇబ్బందులను చెక్..





ప్రజావినికిడి,(షాద్ నగర్): షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాలతో ఫరక్ నగర్ మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్ మట్టి పోసి చదును చేయించారు. బుధవారం సాయంత్రం మున్సిపల్ పరిధిలోని చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి సమీపంలో రోడ్డు గుంతల మయంగా ఉండటంతో మట్టి పోసి చదును చేయించారు. రైల్వే బ్రిడ్జి నిర్మాణం పనుల్లో ఆలస్యం చోటు చేసుకుంటుందని.. అక్కడ ఉన్న రహదారి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని విషయాన్ని స్థానిక మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్, కొంతమంది జర్నలిస్టులు శ్రీనివాస్, రమేష్,శివకుమార్ లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే ఎమ్మెల్యే ఆర్ అండ్ బి డి ఈ కి ఫోన్ చేసే క్రమంలోనే అన్న మీరు ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన పనిలేదని తానే స్వయంగా మట్టిని తీసుకువచ్చి రోడ్డుపై పోసి చదును చేయిస్తానని మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్ ఎమ్మెల్యేకు వివరించారు.దాంతో ఎమ్మెల్యే తక్షణమే ఆ పని చేయించి వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణం పనులు వచ్చే ఏడాది సంక్రాంతి పండుగ తరువాత పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. అందులో భాగంగానే మాజీ ఎంపీపీ ప్రకాష్ గౌడ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దాంతో వాహనదారులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# శివరాంపల్లిలో భారీ అగ్నిప్రమాదం..

**శ్రీ లక్ష్మీ బట్టలు దుకాణంలో షార్ట్ సర్క్యూట్**





ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): నవంబర్ 20, రాజేంద్రనగర్ నియోజకవర్గం శివరాంపల్లి వద్ద ఉన్న శ్రీ లక్ష్మీ బట్టల దుకాణంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. సుమారు పది లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.

# అయ్యప్ప భక్తులకు అన్నదానం మహాపుణ్యం..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**అయ్యప్ప భక్తులకు అన్నవితరణ చేసిన ఎమ్మెల్యే శంకర్..**





ప్రజావినికిడి,(షాద్ నగర్): అయ్యప్ప భక్తులకు అన్నదానం మహా పుణ్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో అయ్యప్ప స్వాములుకు భిక్ష మొదటి రోజు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ఏర్పాటు చేసిన మొదటి కార్యక్రమన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అయ్యప్ప భక్త సమాజం మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్,గూనెల్లి రమేష్, విల్సన్ టైలర్ బాల్ రెడ్డి అశోక్ గౌడ్ రవీందర్ గౌడ్ శికీరారమేష్ పోలే రాజేశ్వర్ నేతలు అగ్గనూర్ బస్వం,కట్ట వెంకటేష్ గౌడ్,శ్రీశైలం గౌడ్,కొమ్ము కృష్ణ,కృష్ణ రెడ్డి, మురళీ తదితరులు పాల్గొన్నారు.


# తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను పరిగణనలోకి తీసుకోవాలి

**తిరుమల దర్శనానికి సంబంధించి... టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడికి కేటీఆర్ విజ్ఞప్తి**

**కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ నాయుడు**

**తెలంగాణ దేవాలయాలకు తోడ్పాటును అందించాలన్న కేటీఆర్**





హైదరాబాద్ నవంబర్ 20ప్రజావినికిడి: తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే తెలంగాణ భక్తుల దర్శనానికి తెలంగాణ ప్రాంతానికి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇచ్చే లేఖలను పరిగణనలోకి తీసుకోవాలని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఈరోజు హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో కేటీఆర్‌ను బీఆర్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. కేటీఆర్‌కు శ్రీవారి తీర్థప్రసాదాలు అందించారు. బీఆర్ నాయుడుకు కేటీఆర్ శాలువా కప్పి వెంకటేశ్వరస్వామి వారి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఆయనకు లేఖల విషయమై విజ్ఞప్తి చేశారు. అలాగే, కరీంనగర్, సిరిసిల్లలో గతంలో శంకుస్థాపన చేసిన టీటీడీ దేవాలయాల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా సహకరించాలని కోరారు. తెలంగాణ వ్యాప్తంగా ఎన్నో ప్రసిద్ధి చెందిన ఆలయాలు ఉన్నాయని, వాటి అభివృద్ధికి టీటీడీ తరఫున తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. కేటీఆర్ విజ్ఞప్తికి బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# కండ్లకోయ గేట్‌వే ఐటీ పార్క్ నిర్మాణం..

## భూమి పూజతో ప్రారంభం.. సాకారం కానున్న యువత ఆశలు..

### పాల్గొన్న కిటీఈఏ అధ్యక్షుడు, ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్.. మేడ్చల్ మెట్రో రైలును కూడా ఫేజ్ 2 లో సాధిస్తాం: ఓరుగంటి...

ప్రజావినికిడి,(మేడ్చల్):
మేడ్చల్ మెట్రోరైల్ సాధన సమితి.
కండ్లకోయ గేట్‌వే ఐటీ పార్క్ అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిని దాటింది.భూమి పూజా కార్యక్రమం తర్వాత అధికారికంగా గ్రౌండ్‌వర్క్ ప్రారంభమైంది. తెలంగాణ ప్రభుత్వం సహకారంతో 2017 నుంచి ఈ ప్రాజెక్టుకు నిరంతర సహకారం కొనసాగుతున్న లాస్య ఇన్ఫోటెక్ మేనేజింగ్ డైరెక్టర్,కొంపల్లి ఐటీ ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ (కిటీఈఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనేక సంవత్సరాల నిరంతర నిరీక్షణ తర్వాత, తెలంగాణ ప్రభుత్వం కండ్లకోయలో సువిశాలమైన 12 ఎకరాల స్థలాన్ని కేటాయించింది.ఇది 2022లో మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ నేతృత్వంలో జరిగిన శంకుస్థాపన వేడుకతో ముగిసింది.అయితే ఈ ప్రయాణంలో స్పందన లేకపోవడంతో బాటు అడ్డంకులు ఎదురయ్యాయి. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్




కార్పొరేషన్ (టిఎస్ ఐఐసి) జారీ చేసిన నిర్మాణ టెండర్ల కోసం భావి బిల్డర్లకు యాదవ్ మరియు అతని బృందం ఎంతగానో సహకరించారు. డిపార్ట్‌మెంట్ అలాగే వివిధ ఐటీ పార్క్ డెవలపర్‌లతో నిరంతర సంభాషణలలో నిమగ్నమై ఉన్నారు. అంతిమంగా, బెంగళూరులో ఉన్న



ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ ఎస్ఎంఎస్ ఇన్‌ఫ్రా,పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ ) మోడల్‌లో ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడానికి ముందుకొచ్చింది.కండ్లకోయ గేట్‌వే ఐటీ పార్క్‌లో 30,000 ఉద్యోగాల కల్పన అంచనాతో,ఐటీ నివాస అలాగే వాణిజ్య కార్యకలాపాల కోసం ప్రత్యేక బ్లాకులను కలిగి ఉంది. “ఈ ఐటి ప్రాజెక్ట్ నార్త్ ఐటి కారిడార్ అభివృద్ధిలో ఒక మైలురాయి మాత్రమే కాదు, ఇది ఈ ప్రాంతానికి పరివర్తనకు ప్రాతినిధ్యం వహిస్తుంది” అని ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు.ఈ అభివృద్ధితో పాటు,హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు 2వ దశ విస్తరణలో భాగంగా సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న మేడ్చల్ మెట్రో రైలును సాధించడంపై ఓరుగంటి విశ్వాసం వ్యక్తం చేశారు.మేడ్చల్ మెట్రో రైల్ సాధన సమితి, క్రియాశీల సభ్యునిగా,ఓరుగంటి విస్తృత ప్రచారానికి నాయకత్వం వహించారు, మేడ్చల్ మెట్రో రైలు కోసం 100,000 సంతకాలను సమీకరించాలనే ఆకాంక్షతో ఇప్పటి వరకు 20,000 సంతకాలను సేకరించారు.ఇంకా సంతకాల సేకరణ కొనసాగుతోంది.ఉత్తర హైదరాబాద్‌కు ఇది చాలా కీలకమైన సమయం అని ఓరుగంటి అన్నారు. “నగరం చుట్టుపక్కల 360-డిగ్రీల అభివృద్ధి చాలా అవసరం, మరియు మేడ్చల్ మరియు దాని పరిసర ప్రాంతాలలో కనెక్టివిటీ మరియు మొత్తం అభివృద్ధిని మెరుగుపరచడానికి ఐటీ పార్కులు మరియు మెట్రో రైలు సేవల స్థాపన అత్యవసరం.అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఈ అభివృద్ధికి ప్రాధాన్యతనివ్వాలని సంఘం సభ్యులు కోరుతున్నారు.మనం ముందుకు సాగుతున్నప్పుడు, కండ్లకోయ గేట్‌వే ఐటీ పార్క్ ఊహించిన మెట్రో రైలు ఉపాధి అవకాశాలను పెంపొందించడమే కాకుండా,హైదరాబాద్ ఉత్తర కారిడార్ యొక్క ఆర్థిక ప్రకృతి దృశ్యాన్ని వేగవంతం చేయడంలో ఉత్ప్రేరకంగా కూడా పనిచేస్తాయని లాస్య ఇన్ఫోటెక్ మేనేజింగ్ డైరెక్టర్, కొంపల్లి ఐటీ ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ (కిటీఈఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు.

## అనంతుల సురేందర్ రెడ్డి రెండో కూతురు జాన్వి వివాహం కు హాజరైన

### :మధుయాష్కి గుత్తా సుఖేందర్ రెడ్డి..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
కేబీఆర్ కన్వెన్షన్ లో కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు అనంతుల సురేందర్ రెడ్డి రెండో కూతురు జాన్వి వివాహం యశ్వంత్ రెడ్డితో బుధవారం నిర్వహించారు.ఈ వివాహానికి తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,టిపిసిసి క్యాంపేనింగ్ కమిటీ చైర్మన్,మాజీ పార్లమెంట్ సభ్య లు,మధుయాష్కి గౌడ్,మదర్ డైరీ మాజీ చైర్మన్ జితేందర్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య అందరికి ఆదర్శం

### :మంత్రి కోటిమరెడ్డి వెంకట్ రెడ్డి..

ప్రజావినికిడి,(కామా రెడ్డి):
పరీక్షలో పాసై మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అయిన అయిల్వార్ సౌజన్య రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. బుధవారం రోజు మంత్రుల నివాస సముదాయంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తో కలిసి కామారెడ్డి జిల్లా, మద్నూర్ మార్కెట్ చైర్మన్ ఎన్నికైన సందర్భంగా..మంత్రిని కలిసి ఆశీర్వాదం తీసుకున్న అయిల్వార్ సౌజన్యను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభినందించారు. రాజకీయాల్లో ఎక్కడో ఒకచోట మార్పు మొదలు కావాలని.. అది సౌజన్య నుంచే మొదలైందని.. అందరు ఈ విధానాన్ని పాటిస్తే ప్రజలకు జవాబుదారిగా ఉండొచ్చని ఆయన అన్నారు.
సాధారణంగా రాష్ట్రంలో ఏ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నిక అయినా.. స్థానిక ఎమ్మెల్యేనో,మంత్రో సిఫారసు చేస్తారని.. కానీ,పరీక్షలు నిర్వహించి ప్రతిభ కలిగినవాళ్లు, చదువుకున్నవాళ్లు చైర్మన్ కావాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మంచి





ప్రయత్నం చేశారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభినందించారు. మూడు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ముగ్గురు సీనియర్ లీడర్లతో కలిపి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నికకు కమిటీ వేసి,ప్రశ్నపత్రం రూపొందించి.. అందులో ఎక్కువ మార్కులు వచ్చిన టాపర్ ని చైర్మన్ చేయడం సహసోపేతమైన నిర్ణయమని,ఇది సమకాలిన రాజకీయాల్లో ఒక నూతన ఒరవడికి నాంది పలుకుతుందని ఆయన ఆశాభావంవ్యక్తం చేశారు.ప్రతీ ఎమ్మెల్యే ఇదే విధంగా ప్రయత్నిస్తే.. రైతులకు మరింత మెరుగైన సేవలు అందే అవకాశం ఉందని మంత్రి స్పష్టం చేశారు.
అంతేకాదు,గ్రామంలో, పంచాయితీ నిధులు దుర్వినియోగం కాకుండా గ్రామంలో నలుగురు వాలంటీర్లతో ఒక పర్యవేక్షక కమిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి నిధులు పక్కదారి పట్టకుండా మంచి ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కొనియాడారు. రాజకీయాల్లో పారదర్శకత, జవాబుదారితనం లేకపోవడంతో దేశం వెనకబాటుకు గురవుతుందని,విద్య పెరిగిన ఈ రోజుల్లో ఇటువంటి ప్రయత్నాలు కారు చీకటిలో వెలుగుదివ్వెలుగా సమాజానికి మంచి సందేశం ఇస్తాయని ఆయన ప్రశంసించారు. డబ్బు ప్రమేయం పెరిగిపోయిందని రాజకీయాలకు దూరంగా ఉంటున్న యువతకు రాజకీయాల పట్ల ఒక నమ్మకాన్ని కలిగిస్తాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంతోషంవ్యక్తం చేశారు.

## వాటర్ వర్క్స్ అధికారులచే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమావేశం..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి బుధవారం రోజు తన క్యాంపు కార్యాలయంలో వాటర్ వర్క్స్ అధికారులచే సమావేశం ఏర్పాటు నిర్వహించడం జరిగింది.దానిలో భాగంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,శివారు ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్క ఇంటికి మంచినీటి సౌకర్యం మరియు డ్రైనేజీ వ్యవస్థ కల్పించే దిశగా పనిచేయాలని సూచించారు.అలాగే రాబోయే 30 సంవత్సరాల వరకు ఎవరికి ఇబ్బందులు లేకుండా ట్రంక్ లైన్ నిర్మాణ పనులు అనుసంధానం చేయాలని తెలిపారు.అలాగే ట్రంక్ లైన్స్ నిర్మాణ పనులు చేస్తూ వాటర్ వర్క్స్ సంబంధించిన నిర్మాణాలు కూడా చేయాలని ఆదేశించారు.అలాగే అట్టి పనుల్లో ఎలాంటి అలసత్వం చేయొద్దు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ సర్కిల్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి,డి.జీ.ఏం.రాజ్ గోపాల్,మేనేజర్ వాహిణి పాల్గొన్నారు.

## మద్యం అమ్మకాల మీద ఉన్నంత శ్రద్ధ..

# వడ్ల కొనుగోలు మీద లేదు..

500 వందల బోనస్ అయిపోయింది.
ప్రభుత్వం ఏర్పడి 11 నెలలైనా రైతు రుణమాఫీకి దిక్కులేదు..
కాంగ్రెస ప్రభుత్వం, సన్న వడ్లకు సున్న.. దొడ్డు వడ్లకు గుండుసున్న పెట్టింది..
కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ధగా, మోసం చేస్తోంది..
మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు..
హరీష్ రావుతో పాటు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..






ప్రజావినికిడి,(దేవరగద్ర):
కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అటకెక్కి, రైతులకు 500 ఇస్తానన్న బోనస్, బోగస్ మాటలుగా మిగిలిపోయి, రుణమాఫీని రణమాఫీ గా మార్చి,2 యూనిట్ల ఉచిత కరెంటు అని ఉత్తుత్తి మాటలు చెప్పి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను దగా,మోసం చేస్తున్నాడని మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు.మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు దేవరగద్ర నియోజకవర్గంలోని మదనాపురం మండల కేంద్రంలో కురుమూర్తి స్వామి జాతరకు వెళ్తు మార్గ మధ్యలో వడ్లని ఎండబెట్టిన రైతన్నలతో మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని,పత్తి,వడ్లు పండించిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని,కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడం,రైస్ మిల్లులతో టైఅప్ చేయడం ఆలస్యం కావడం,డబ్బులు ఆలస్యంగా ఇవ్వడం కారణంగా సగానికి సగం ధాన్యాన్ని రైతులు దళారులకు అమ్మి నష్టపోతున్నారని అన్నారు.2300 మద్దతు ధర ఉంటే..రైతులు 1900కే ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, 500 వందల బోనస్ బోగస్ అయిపోయిందని విమర్శించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వానకాలం రైతు బంధు వేయలేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వడ్లు కొనుగోలు చేయకపోతే అధికారులను ఎవ్వరిని అడగట్లేదని,మద్యం అమ్మకాలు చేయకపోతే చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..వడ్లు కొనుగోలు చేయకపోతే ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ సర్కార్ ఎవరికోసం పనిచేస్తుంది ప్రజల కోసమా,భయమేనా లేక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తన చుట్టాల కోసమా అంటూ విమర్శించారు. యాసంగికి ముందే రైతులకు రైతుబంధు, రూ.2లక్షల రుణమాఫీ చేయాలి కానీ రైతుబంధు బంద్ అయింది.రుణమాఫీ సగం లోనే ఆగిపోయింది అంటూ ఎద్దేవా చేశాడు. ఎన్నికల మానిఫెస్టోలో చెప్పిన ప్రకారం.. రైతులకు 500 బోనస్ ఇవ్వాలి డిమాండ్ చేస్తూ,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 11 నెలలైనా రైతులకు రుణమాఫీ చేయట్లేదు.
కానీ, మహారాష్ట్రకు వెళ్లి తెలంగాణలో రైతులకు 500 బోనస్ ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నాడు. కానీ గొప్పలు కుప్పలుగా మిగులుతున్నాయి తప్పితే ఎక్కడ పనులు జరగలేదని ముఖ్యమంత్రి అబద్ధాలతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాడని విమర్శించాడు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ షరతులు లేకుండా పూర్తి రుణమాఫీ చేయాలి,రైతుబంధు డబ్బులు వేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక భూములకు విలువ దగ్గిపోయింది. రియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయింది. భూములు కొనే దిక్కు లేకుండా పోయింది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి, వడ్లు కొనుగులో చేయాలని,మద్ధతు ధర చెల్లించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం, సన్న వడ్లకు సున్న.. దొడ్డు వడ్లకు గుండుసున్న పెట్టిందని ఎద్దేవా చేశారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి, దేవరగద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వేంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజు, మరియు బిఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్లు, మాజీ జడ్పిటిసిలు,మాజీ ఎంపీపిలు,మాజీ ఎంపిటిసిలు,మాజీ సర్పంచులు బిఆర్ఎస్ నాయకులు భారీగా హాజరైనారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# కల్తీ ఆహారంలో తెలంగాణ టాప్..
# జనం ప్రాణాలు పోతున్నా పట్టించుకోని ప్రభుత్వం..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
ఆహార కల్తీతో తీవ్ర అనారోగ్యం-పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి మాట్లాడుతూ,ఆహార కల్తీ తో డబ్బులను ఎక్కువగా సంపాదించాలనే అత్యాశ,దురాశతో కొందరు వ్యాపారులు జనాల ఆరోగ్యాన్ని పాడు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ సిటీలో, కల్తీ ఆహారం తయారు. చేస్తున్న వారిపై అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వ్యాపారులు ఇస్తున్న మామూళ్ళకు,కొందరు అధికారులు ఆశపడి నామమాత్రపు తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి మండిపడుతున్నారు.ఇక స్ట్రీట్ ఫుడ్, చిన్నచిన్న టిఫిన్ సెంటర్లలో నాణ్యతను పరిశీలించే దిక్కు కూడా లేదని జనాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఆహార పదార్థాల కోసం,ఏ నూనె వాడుతున్నారో, ఎన్నిసార్లు వేడిచేసిన నూనె ఉపయోగిస్తున్నారో కూడా అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. దీనివల్ల బయట తినేవారు,డబ్బులు చెల్లించి మరీ అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏవో కొన్ని హెూటల్స్,రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించడం, నాసిరకం ఫుడ్, అపరిశుభ్రత,కల్తీ ప్రొడక్ట్స్ కనిపిస్తే నోటీసులు ఇవ్వడం, నామమాత్రపు ఫైన్ విధించి వదిలేయడం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనివల్ల ఆహారం కల్తీ చేసే వారికి భయం లేకుండా పోతున్నదని, ఇలాంటి పరిస్థితుల్లో బయట తిండి తినకపోవడమే మంచిదని,బయట లభించే ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని,ఇంట్లోనే తాజాగా వండుకుని తినడం మేలని సదానంద రెడ్డి సూచిస్తున్నారు. అనవసరంగా బయట తిని ఆరోగ్యం పాడు చేసుకోవద్దని సదానంద రెడ్డి ప్రజలకు మరీ మరీ చెబుతున్నారు. ఇలాంటి ఆహార కల్తీ వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. కల్తీ ఆహార పదార్థాలు తినడం వల్ల శరీరానికి హానికరం.కల్తీ ఆహార పదార్థాల్లో, హానికరమైన రంగులు, రసాయనాలు వాడటం వల్ల ప్రాణాంతక క్యాన్సర్లకు కారణమవుతున్నాయి. మరికొన్ని కల్తీ ఆహార పదార్థాల వల్ల గుండె, మూత్రపిండాలు, కాలేయం,జీర్ణ వ్యవస్థ పాడై ప్రాణాంతకంగా మారుతుంది. కల్తీ వల్ల విరోచనాలు, కడుపునొప్పి, కీళ్లనొప్పులు,కాళ్ల వాపులు వస్తున్నాయి. కొన్ని కల్తీ ఆహార పదార్థాల వల్ల మెదడు కూడా దెబ్బ తినే ప్రమాదం ఉంది.కల్తీ ఆహార పదార్థాలను ఆకర్షణీయంగా, రుచిగా తయారు చేయడానికి ఎన్నో రసాయనాలను కలుపుతున్నారు. ఆహార పదార్థాల్లో అల్యూమినియం, పొటాషియం ఎక్కువ మోతాదుల్లో ఉండటం వల్ల మెదడు, ఎముకలు దెబ్బతింటాయని, దీనివల్ల కొందరు ప్రజలు దవాఖానాల చుట్టూ తిరగనీకనే పరిమితమవుతు ఇల్లు,గల్లా గుల్ల చేసుకుంటున్నారని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి తనవిచారాన్ని వ్యక్తపరిచాడు. తెలంగాణలో ఆహార పదార్థాల నాణ్యత పరీక్షలు చేసే సంచార లాబొరేటరీలపై కనీసం టోల్ ఫ్రీ నెంబర్ కానీ, ఫిర్యాదులు చేసేందుకు ఫోన్ నెంబర్లు కానీ పెట్టకపోవడం వల్ల ప్రజలు ఎవరికి ఫిర్యాదు చేయాలో, ఎలా ఫిర్యాదు చేయాలో తెలియక ప్రజలు నిరాశకు గురవుతు పాలకులు, అధికారులపై శాపనార్థాలు పెడుతున్నారని సదానంద రెడ్డి తన ఆవేదనను వ్యక్తపరిచాడు.కల్తీని నిరోధించాల్సిన ఫుడ్ ఇన్స్పెక్టర్లకు,చిత్తశుద్ధి లేదని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి ఆరోపించారు.ఈ కార్యక్రమంలో నర్రి లింగస్వామి,కుండే మహేష్,గోరిగ సత్య కిరణ్,మోటే సురేష్, గోరిగ రామకృష్ణ,నర్రి మహేష్,రేముద్దుల కృష్ణ తదితర యువకులు పాల్గొన్నారు.




# భవిష్యత్ ఎజెండా సిపిఎస్ రద్దు
## ప్రధాన అంశంగా లెఫ్ట్ పార్టీల గుర్తింపు

న్యూఢిల్లీ,నవంబర్ 20ప్రజావినికిడి:
సిపిఎస్ రద్దు ఇప్పుడు ఎన్నికల ఎజెండాగా మారింది. ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలకు లెఫ్ట్ పార్టీలతో పాటు అన్ని వర్గాలు మద్దతుగా నిలుస్తున్నాయి. మహారాష్ట్ర, జార్ఖండ్‌లో కూడా దీని ప్రభావం కనిపిస్తోంది. ఈ క్రమంలో ఉద్యోగులు ఎవరివైపు మొగ్గ చూపుతారన్న ఆసక్తి పెరిగింది. ఈ రెండు రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు అంశాన్ని ఎజెండా పైకి తెచ్చారు. ఇక్కడ బిజెపి ఓటమి పాలైతే సిపిఎస్ రద్దుకు సానుకూల పరిస్థితి ఏర్పడవచ్చు. ఇప్పుడు దేశంలో ఓపిఎస్ అమలవుతున్న రాష్ట్రాల సంఖ్య ఐదుకు చేరింది. జమిలి ఎన్నికలు వస్తే సిపిఎస్ సమస్యను ఎన్నికల ఎజెండాగా మార్చాల్సిన అవసరముంది. ఇక్కడ కూడా ప్రధానంగా ఓపిఎస్ అమలుకు మోకాలు అడ్డం పెడుతున్న పార్టీ బిజెపి. మిగతా పార్టీలపై ఒత్తిడి పెంచగలిగితే సిపిఎస్ రద్దుకు గట్టి హామీ పొందగల అవకాశం వుంది. జాతీయస్థాయిలో జమిలి ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్నది. జాతీయ ఎన్నికలతో పాటు అన్ని రాష్ట్రాల్లో
శాసనసభలకు ఒకేసారి ఎ÷-నికలు నిర్వహిస్తే సిపిఎస్ వేడి తగలక మానదు. ఎన్నికల్లో ఆశించిన విధంగా సిపిఎస్ రద్దుకు కట్టుబడిన ప్రభుత్వాలు వచ్చినట్లైతే, సిపిఎస్ రద్దు విషయాన్ని ప్రధాన రాజకీయ పార్టీలు విస్మరించలేని ఒక అనివార్య పరిస్థితి ఏర్పడుతుంది. సిపిఎస్ రద్దు కావాలంటే దేశంలో ఈ సానుకూల పరిస్థితులే సమకూరాలి. ప్రస్తుత మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో సీన్ రివర్స్ కాక తప్పదని లెఫ్ట్ పార్టీలు అంచనా వేస్తున్నాయి. అయితే ఈ అంచనాలు వాస్తవ రూపం దాల్చాలంటే, జమిలి ఎన్నికలకు ముందు ఆయా రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున సిపిఎస్ వ్యతిరేక ఉద్యమం ఊపందుకోవాలి. అందు కోసం సదస్సులు, సెమినార్లు, ధర్నాలు, ఆందోళనలు అవిశ్రాంతంగా జరుగుతూనే వుండాలి. చిన్న చిన్న అవరోధాలకే ఆగిపోకూడదు. పాలక వర్గాలు తమ ప్రయోజనాలను కాపాడుకోవడం కోసం ఎంతకైనా తెగిస్తాయి. సిపిఎస్ వ్యతిరేక ఉద్యమాన్ని జగన్ ప్రభుత్వం అణచివేసిన తీరు దీనికి ఉదాహరణ. కాబట్టి జావగారిపోవడం కాదు. తట్టుకొని నిలబడాలి. అందుకు ఐక్య కార్యాచరణ అత్యవసరం.



ఉద్యోగులు వారి సంఘాల మధ్య పూర్తిస్థాయి ఐక్యత సాధించడంతో పాటు కార్మిక సంఘాల సహకారాన్ని కూడా తీసుకోవాలి. వాస్తవానికి సిపిఎస్ చట్టం కాకుండా 2004 నుండి దాదాపు దశాబ్ద కాలం పాటు పార్లమెంట్‌లో పోరాడింది వామపక్షం. కాబట్టి సిపిఎస్ వ్యతిరేక ఉద్యమానికి వామపక్ష పార్టీలు, వాటి ఆధ్వర్యంలోని ప్రజాసంఘాలు నిజమైన మిత్రులు. ఈ విధమైన విశాల మద్దతు కూడగట్టగలిగితేనే ఉద్యోగుల సిపిఎస్ రద్దు కల నెరవేరుతుంది. కాబట్టి ఉద్యోగులు, వారి సంఘాలు ఈ దిశగా ఆలోచించి ఆచరణకు పూనుకోవడం నేటి కర్తవ్యం. అందుకు సిపిఎం ఎప్పటికీ పోరాడుతుందని ఆ పార్టీ నేతలు హామీ ఇస్తున్నారు.

# నూతన పాలక మండలి నిర్ణయాలు అద్భుతం..
## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**తిరుమల నవంబర్ 20ప్రజావినికిడి:**
నూతన పాలక మండలి అద్భుతమైన నిర్ణయాలు తీసుకుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారి శ్రీవారిని దర్శించుకున్న కిషన్ రెడ్డి ఈ అద్భుతమైన నిర్ణయాలు తీసుకున్న టీటీడీ బోర్డుకు, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ%ౌ% ప్రముఖ దేవస్థానాల్లో అన్యమతస్థులు ఉండటం వల్ల అనేక ఇబ్బందులు వస్తున్నాయన్నారు. అన్యమతస్తులను ప్రభుత్వ రంగంలో బదిలీ చేయాలనే నిర్ణయం శుభదాయకమన్నారు. హిందూ దేవాలయాల్లో హిందువులే విధులు నిర్వహించాలన్నారు.అన్యమతస్తులు ఉండటం వల్ల అభిప్రాయ బేధాలు వస్తున్నాయన్నారు. తిరుమలలో రాజకీయ ఉపన్యాసాలు, ప్రసంగాలను నిషేధించడం శు భపరిణామమన్నారు. రాజకీయ పరమైన కార్యక్రమాలు చేపడితే శిక్ష విధించేలా పాలకమండలి చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలు తుంగలో తొక్కిన వారిపై ప్రివిలేజ్, దర్శన విషయంలో కఠినంగా వ్యవహరించాలన్నారు.కొన్ని సంఘటనలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలు గతంలో దెబ్బతిన్నాయన్నారు. తిరుమల పర్యాటక కేంద్రం కాదు%ౌ% హిందూ దేవతలపై విశ్వాసం విధేయత ఉండే వాళ్లకే దర్శనం కల్పించడం హర్షణీయమన్నారు. స్థానికులకు దర్శన సదుపాయం కల్పించడం మంచి నిర్ణయమన్నారు.

# ఆక్వా ఎగుమతులపై అంతర్జాతీయ ప్రభావం
## ధరలు తగ్గడంతో నష్టాల్లో రైతులు




**ఏలూరు,,**నవంబర్ 20 ప్రజావినికిడి:
ప్రభుత్వానికి ఏటా కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించి పెడుతున్న రంగం ఆక్వాదే. అయితే దీనికి ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహం లేకపోయినా మొదటి నుంచి రైతులే కష్టనష్టాలను ఎదుర్కొని సాగు చేస్తున్నారు. ఆక్వారంగం అభివృద్ధికి ప్రభుత్వం నామమాత్రం గానే చర్యలు తీసుకుంటుంది. మూడేళ్లుగా రొయ్యల మేత ధరలు పెరుగుతున్న తీరుపై ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్నారు. లక్ష్యానికి మించి ఉత్పత్తులు సాధిస్తూ రాష్ట్రాన్ని ఆర్థికంగా ముందుకు నడిపిస్తూ విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తున్నా నాయకులకు మాత్రం పట్టడం లేదు. వ్యాధుల తీవ్రత, నీటి కొరత, మౌలిక వసతుల లేమి, నూతన పరిజ్ఞానం అందుబాటులో లేక నష్టాలపాలవుతున్నారు. ప్రస్తుతం ఆక్వా రైతులు తీవ్ర గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. విదేశాలకు ఎగుమతులు నిలిచిపోవడంతో వ్యాపారులు కొనుగోళ్లు బాగా తగ్గించడం వల్ల మార్కెట్లో రొయ్య ధర దారుణంగా పతనమైంది. విదేశాల నుంచి ఆర్డర్లు లేక ప్రాసెసింగ్ ఎ÷-లాంట్లు, కోల్డ్ స్టోరేజీలు రొయ్యల నిల్వలతో నిండిపోయాయి. రొయ్యల సాగు ఖర్చు బాగా పెరిగిపోయింది. రూ.లక్షల నష్టాలతో రొయ్య రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. జనవరి వరకు ఆగి ఫిబ్రవరి నుంచి పండుగప్ప సాగు చేయాలనే ఆలోచనలో కొంతమంది రైతులున్నారు. ఉమ్మడి జిల్లాలో రొయ్యల సాగు విస్తీర్ణం 1.2 లక్షల ఎకరాల్లో సాగవుతోంది. వార్షిక ఉత్పత్తి నాలుగు లక్షల టన్నులు. వార్షిక ఆదాయం రూ.18 వేల కోట్లు. 24 శీతల గిడ్డంగులు ఉన్నాయి. విదేశాలకు ఆర్డర్లు తగ్గడంతో ఆక్వా మార్కెట్ కుదేలైంది. పలు దేశాల్లో రొయ్య దిగుబడులు బాగా వచ్చాయి. దీంతో మన ప్రాంతం నుంచి ఎగుమతులు తగ్గిపోయాయి. మొన్నటి వరకు అధిక వర్షాలు, ప్రస్తుతం చలి వాతావరణం కారణంగా వైరస్‌లు విజృంభించి రొయ్యల దిగుబడులు 50 శాతానికి పడిపోయాయి. ఆర్థికమాంద్యం నేపథ్యంలో యూరోపియన్ దేశాలకు ఎగుమతులు భారీగా క్షీణించాయి. ఎగుమతులు తగ్గడంతో ఆ ప్రభావం రొయ్యల మార్కెట్లపై పడింది.

# మధ్యాహ్న భోజనం వికటించి 110 మంది విద్యార్థులకు అస్వస్థత



నారాయణపేట నవంబర్ 20ప్రజావినికిడి:
మాగనూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 110 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే%ౌ% మధ్యాహ్నం భోజనంలో భాగంగా అన్నం, పప్పు, గుడ్డు తిన్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయుడు వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యుడిని పాఠశాలకు పిలిపించి వైద్యం చేయించారు. కొంతమంది విద్యార్థులకు పాఠశాలలోనే ప్రథమచికిత్స అందించగా, పరిస్థితి విషమంగా ఉన్న మరి కొందరిని మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరిలో తీవ్ర అస్వస్థతకు గురైన ముగ్గురు విద్యార్థులను మహబూబ్‌నగర్ ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. కాగా,మధ్యాహ్న భోజనం వికటించి అస్వస్థతకు గురైన విద్యార్థులను తమ తమ ఇళ్లకు వెళ్లవలసిందిగా ఉపాధ్యాయులు భయపెట్టినట్టుగా పలువురు తెలిపారు. దీనివల్ల ఫుడ్ పాయిజన్ విషయాన్ని దాచిపెట్టడానికి పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న డిఈఓ అబ్దుల్‌ఘని పాఠశాలకు చేరుకుని విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, వంట ఏజెన్సీ, పాఠశాల హెచ్ఎం నిర్లక్షమే సంఘటనకు కారణమని డిఓఓతో వాగ్వాదానికి దిగారు. గతంలో పాఠశాలలో ఫుడ్ పాయిజన్ విషయంలో పై అధికారులు బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడంతో వంట ఏజన్సీ సభ్యులు, హెచ్ఎం నాణ్యమైన భోజనాన్ని అందించడంలో నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. వెంటనే వంట ఏజెన్సీని మార్చాలని డిమాండ్ చేశారు.

# గచ్చిబౌలిలో పక్కకు ఒరిగిన నాలుగంతస్తుల భవనం కూల్చివేత!...



హైదరాబాద్ నవంబర్ 20ప్రజావినికిడి:
హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో పక్కకు ఒరిగిన నాలుగంతస్థుల భవనం కూల్చివేత పనులు కొనసాగుతున్నాయి. ఇక్కడి సిద్ధిఖి నగర్‌లో కొద్దిపాటి స్థలంలో నిర్మించిన నాలుగంతస్థుల కొత్త భవనం పక్కకు ఒరిగింది. పక్కన ప్రారంభమైన మరో భవనం నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో ఆ ప్రభావం పడిందని అంటున్నారు. దీంతో నిన్న రాత్రి ఎనిమిదిన్నర గంటలకు ఈ భవనం ఒక్కసారిగా గుంతల వైపు వంగింది.ఈ భవనం చుట్టుపక్కల స్థానికులను హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులు ఖాళీ చేయించి, హైడ్రాలిక్ యంత్రం సాయంతో కూల్చివేస్తున్నారు. పైఅంతస్తు నుంచి కూల్చివేతను ప్రారంభించారు. హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది పనులను పర్యవేక్షిస్తున్నారు. ఈ భవనం పూర్తిస్థాయిలో కూల్చివేసేందుకు మరికొన్ని గంటలు పట్టనుంది.

# హీరో సిద్ధార్థ్ "మిస్ యు"

## నవంబర్ 29న థియేటర్స్ లో విడుదల..

ప్రజావినికిడి,(సినిమా):



హీరో సిద్దార్థ్ నటించిన లేటెస్ట్ మూవీ మిస్ యు.ఎన్ రాజశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 29న గ్రాండ్ రిలీజ్ కి సిద్ధం అవుతోంది. ఈ మేరకు రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. 7 మైల్స్ పర్ సెకండ్ సంస్థ నిర్మాణంలో ఈ చిత్రం తెరకెక్కింది. ఆషిక రంగనాథ్ హీరోయిన్ గా నటించారు. లవ్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ చిత్రంలో సిద్దార్థ్ మునుపటిలా తనలోని రొమాంటిక్ వైబ్స్ చూపించబోతున్నాడు. అదే విధంగా ఈ చిత్ర కథ ఫీల్ గుడ్ కంటెంట్ తో ఉండబోతోంది. హీరో, హీరోయిన్ల మధ్య ప్రేమ..ప్రేమలో ఉన్న బలహీనతల చుట్టూ ఈ చిత్ర కథ ఆకట్టుకునే విధంగా ఉంటుంది.బ్రేకప్ తర్వాత కూడా ప్రేమ ఎంత బలంగా మారుతుందో అని ఈ చిత్రంలో చూపించబోతున్నారు.ఈ చిత్రంలో జెపి, పోన్వన్నన్, బాల శరవణన్, కరుణాకరన్ లాంటి నటులు నటించారు. జిబ్రాన్ సంగీతం అందించారు.కేజీ వెంకటేష్ సినిమా టోగ్రాఫర్ గా వ్యవహరించారు. సంగీతంతో పాటు సినిమాలోని విజువల్స్ కూడా ఆకట్టుకునేలా ఉంటాయి అని చిత్ర యూనిట్ తెలిపింది. ప్రేమలో సెకండ్ ఛాన్స్ వస్తే ఎలా ఉంటుంది అనే విషయాన్ని ఎంటర్టైనింగ్ గా అదే సమయంలో ఎమోషనల్ గా చెప్పినట్లు చిత్ర యూనిట్ పేర్కొన్నారు. నవంబర్ 29న రిలీజ్ అవుతున్న మిస్ యు చిత్రాన్ని ఏషియన్ సురేష్ తెలుగు రాష్ట్రాల్లో డిస్ట్రిబ్యూషన్ చేస్తోంది.



# రామ్‌పోతినేని సరసన నటిస్తున్న భాగ్య శ్రీ బోర్సే

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేం పీ మహేశ్ బాబు డైరెక్షన్‌లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీ పూజా కార్యక్రమాన్ని నవంబర్ 21న నిర్వహిస్తున్నట్టు ప్రకటిస్తూ మేకర్స్ విడుదల చేసిన ప్రీ లుక్‌లో సైకిల్‌ను తోసుకుంటూ వెళ్తూ క్యూరియాసిటీ పెంచుతున్నాడు రామ్. 22గా వస్తోన్న ఈ మూవీకి సంబంధించి తాజాగా హీరోయిన్‌ను పరిచయం చేశారు మేకర్స్. ఈ చిత్రంలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. అందమైన ప్రయాణంలో భాగమవుతున్న భాగ్యశ్రీబోర్సేకు స్వాగతం పలుకుతూ మేకర్స్ విడుదల చేసిన స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. టాలీవుడ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్‌తో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పిన భాగ్య శ్రీ బోర్సే.. ఈ సినిమాలో అందాలు ఆరబోసినా బాక్సాఫీస్ వద్ద సినిమా ఢీలా పడిపోయింది. మరి రామ్ సినిమాతోనైనా బ్రేక్ వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు.





# సందీప్ కిషన్.. ఇదే అసలైన గోల్డెన్ ఛాన్స్

యంగ్ హీరో సందీప్ కిషన్ ఇటు తెలుగు, అటు తమిళ్ భాషలలో సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నాడు. గత ఏడాది ధనుష్ 'రాయన్ మూవీలో సందీప్ కిషన్ కీలక పాత్రలో నటించి మెప్పించాడు. ఈ సినిమా రెండు భాషలలో సూపర్ హిట్ అయ్యింది. ఇదిలా ఉంటే ప్రస్తుతం సందీప్ కిషన్ త్రినాథ్ రావు నక్కిన దర్శకత్వంలో 'మజాకా' మూవీ చేస్తున్నాడు. ప్రసన్నకుమార్ బెజవాడ ఈ సినిమాకి కథ అందించాడు. ఈ మూవీ షూటింగ్ కంప్లీట్ అయిపొయింది. సంక్రాంతికి రిలీజ్ అని ఎనౌన్స్ చేశారు. అయితే పోటీ ఎక్కువ ఉండటంతో వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే సందీప్ కిషన్ నెక్స్ట్ మూవీ తమిళంలో ప్లాన్ చేసుకున్నాడు. అది కూడా ఇళయదళపతి విజయ్ కొడుకు జాసన్ సంజయ్ తో కావడం విశేషం. దళపతి విజయ్ రాజకీయాలలోకి ఎంట్రీ ఇవ్వడంతో అతని కొడుకు జాసన్ సంజయ్ ని హీరోగా చూడాలని అనుకున్నారు. అయితే జాసన్ సంజయ్ మాత్రం అనూహ్యంగా దర్శకత్వం వైపు అడుగులు వేసాడు. కోలీవుడ్ బడా నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్ జాసన్ సంజయ్ ని దర్శకుడిగా పరిచయం చేస్తోంది. ఈ సినిమాలో హీరోగా సందీప్ కిషన్ ని కన్ఫర్మ్ చేసుకున్నారు. ఇక చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ గా థమన్ ఫైనల్ అయినట్లు తెలుస్తోంది. త్వరలో క్యాస్టింగ్ అండ్ క్రూ గురించి మేకర్స్ అఫీషియల్ ప్రకటన ఇచ్చే అవకాశం ఉందంట. ఈ సినిమా కోసం దళపతి ఫ్యాన్స్ కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తమ అభిమాన హీరో తనయుడు దర్శకుడిగా చేస్తోన్న మొదటి చిత్రం కావడంతో ఎలా ఉండబోతుందా అని వెయిట్ చేస్తున్నారు. నిజంగా సందీప్ కిషన్ కి ఇది మంచి ఛాన్స్ అని చెప్పొచ్చు. సినిమాకి తమిళనాట మంచి క్రేజ్ లభించే అవకాశం ఉంది. మూవీ కమర్షియల్ సక్సెస్ అయితే తమిళంలో అవకాశాలు పెరగొచ్చు. సందీప్ కిషన్ 'ప్రస్థానం' సినిమాతో 2010లో నటుడిగా కెరియర్ స్టార్ట్ చేశాడు.అయితే ఇన్నేళ్లలో సందీప్ కిషన్ కి ఒక్క 'వెంకట్రాద్రి ఎక్స్ ప్రెస్' మూవీతో బిగ్గెస్ట్ హిట్ వచ్చింది. కొన్ని మూవీస్ బాగున్నాయనే టాక్ తెచ్చుకున్న కమర్షియల్ గా నిర్మాతలకి లాభాలు అందించలేదు. అయితే 'మజాకా' మూవీతో బ్లాక్ బస్టర్ అందుకుంటాననే నమ్మకంతో సందీప్ కిషన్ ఉన్నాడు. అలాగే నెక్స్ట్ జాసన్ సంజయ్ తో చేయబోయే సినిమాపైన చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే దళపతి విజయ్ కి ఎన్నో సూపర్ హిట్ సాంగ్స్ ఇచ్చిన థమన్ అత్తని కొడుకు జాసన్ విజయ్ కి ఎలాంటి మ్యూజిక్ ఇస్తాడనేది కూడా ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# ఇక థియేటర్ల ముందు సినిమా రివ్యూలకు నో





ఇటీవల కాలంలో థియేటర్ల ముందు యూట్యూబ్ ఛానళ్లు, కొందరు నెటిజన్లు రివ్యూలు ఇవ్వడం ఎక్కువైపోయిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే ఈ హడావుడి రివ్యూలు సినిమా ఫలితంపై ప్రభావం చూపిస్తున్నాయని తమిళ్ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ అభిప్రాయపడింది. ఇలాంటి రివ్యూలను కట్టడి చేసేందుకు కీలక నిర్ణయం తీసుకుంది.
సినిమా సమీక్ష పేరుతో వ్యక్తిగత దాడులు.. విద్వేషాలను రెచ్చగొట్టడాన్ని ఖండిస్తూ.. సుదీర్ఘ సందేశాన్ని పోస్ట్ చేసింది. రివ్యూలు ఈ ఏడాది విడుదలైన చాలా సినిమాలపై ప్రభావం చూపించాయి. వీటిలో ప్రముఖంగా ఇండియన్ 2, వెట్టైయాన్, కంగువపై పబ్లిక్ టాక్, యూట్యూబ్ ఛానెళ్లు ఇచ్చే విశ్లేషణలు ఎంతో ప్రభావం చూపించాయి. సినీ పరిశ్రమకు తలనొప్పిగా మారుతున్న ఈ సమస్యను నివారించేందుకు అన్ని సంఘాలు కలిసి రావాలి. థియేటటర్ యజమానులు యూట్యూబ్ ఛానెళ్లను సినిమా థియేటర్ల ప్రాంగణంలోకి అనుమతించకూడదు. ఫస్ట్ డే.. ఫస్ట్ షో సమయంలో థియేటర్ల వద్ద పబ్లిక్ రివ్యూలను అనుమతించవద్దు. రివ్యూల పేరుతో నటీనటులు, దర్శకనిర్మాతలపై వ్యక్తిగత విమర్శలను ఖండిస్తున్నాం. ఇకపై ఇలాంటివి చేస్తే ఒప్పుకునేది లేదని హెచ్చరించింది.

# మాలీవుడ్ మల్టీస్టారర్ కోసం మమ్ముట్టి, మోహన్‌లాల్

మాలీవుడ్ నుంచి పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ ఉన్న లీడింగ్ హీరోల్లో మమ్ముట్టి, మోహన్ లాల్ టాప్‌లో ఉంటారని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ స్టార్ యాక్టర్ల కాంబోలో సినిమా వస్తుందంటే క్రేజ్ ఎలా ఉంటుంది. సిల్వర్ స్క్రీన్‌పై అలాంటి సందడి కనిపించే టైం రాబోతుంది. మహేశ్ నారాయణన్ డైరెక్షన్‌లో రాబోతున్న ఈ మల్టీస్టారర్ ప్రాజెక్ట్ షూటింగ్ దశలో ఉన్న విషయం తెలిసిందే. ఈ మూవీ 150వ రోజు షూటింగ్ శ్రీలంకలో కొనసాగుతోంది. ఈ చిత్రంలో స్టార్ యాక్టర్లు ఫహద్ ఫాసిల్, కుంచకో బోబన్, నయనతార, ఆంటోజోసెఫ్, రెంజిపానికర్, షాహిన్ సిద్దిఖీ, దర్శన్ రాజేంద్రన్, ప్రకాశ్ బెలవడి ఇతర లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. శ్రీలంకలోని గ్రీనరీలో షూటింగ్ స్పాట్‌కు సంబంధించిన స్టిల్స్‌తోపాటు మమ్ముట్టి అండ్ మోహన్ లాల్ టీం ఫొటోలు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి.



# చైనాలో విజయ్ సేతుపతి చిత్రం మహారాజ




కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి కాంపౌండ్ వచ్చిన చిత్రం మహారాజ. కురంగు బొమ్మై ఫేం నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో మక్కళ్ సెల్వన్ 50గా వచ్చిన ఈ చిత్రం జూన్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలై వసూళ్ల వర్షం కురిపించింది. మహారాజ 28 రోజుల థియాట్రికల్ రన్ తర్వాత పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లోకి కూడా జులై 12న డిజిటల్ డెబ్యూ ఎంట్రీ ఇచ్చి.. ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ గ్లోబల్ చార్ట్స్‌లో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. చాలా రోజుల తర్వాత మరోసారి వార్తల్లో నిలిచింది. మహారాజ ఇక చైనీస్ భాషలో సందడి చేయనుంది. చైనాలో భారీ స్థాయిలో విడుదలవుతూ అరుదైన ఫీట్‌ను ఖాతాలో వేసుకోబోతుందన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజా సమాచారం ప్రకారం మహారాజ నవంబర్ 29న చైనా వ్యాప్తంగా 40 వేలకుపైగా స్క్రీన్స్‌లలో విడుదల కానుంది. చైనా ఫిలిం ప్రొడక్షన్ కంపెనీ అలీబాబా పిక్చర్స్‌తో భాగస్వామ్యమవుతూ చైనాలో భారీ సంఖ్యలో విడుదల చేస్తున్న భారతీయ సినిమాగా మహారాజ నిలువనుంది. మరి తెలుగు సినిమాను చైనా ప్రేక్షకుల ఎలా రిసీవ్ చేసుకుంటారనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613